ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 11.05.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఎన్నికలకు తెలంగాణలో ప్రచారం ఈ సాయంత్రంతో ముగిసింది. సోమవారం ఈ నెల 13వ తేదీన ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు
2. పోలింగ్ బృందాలు రేపు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్తాయని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ చెప్పారు.
3. అనేక నియోజకవర్గాల్లో ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్న కారణంగా బ్యాలెట్ యూనిట్లపై ఉన్న అభ్యర్థుల పేర్ల వరసను జాగ్రత్తగా చూడాలని ఎన్నికల ప్రధానాధికారి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.
4. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వేలాది మంది హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళుతున్నారు.

-----------------------------------------

**CEO:** లోక్ సభ ఎన్నికలకు తెలంగాణలో ప్రచారం ఈ సాయంత్రంతో ముగిసింది. నక్సలైట్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ప్రచారం సాయంత్రం నాలుగు గంటలకు ముగియగా ఇతర ప్రాంతాల్లో ఆరు గంటలకు ప్రచారాన్ని ముగించారు. ఈ నెల 13వ తేదీ సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ బృందాలు రేపు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళ్తాయని చెప్పారు. ఉదయం 5:30కు మాక్ పోలింగ్ ప్రారంభమవుతుంది. వామపక్ష తీవ్రవాదం ఉన్న 13 అసెంబ్లీ నియోజకవర్గాలు మినహా ఇతర

ప్రదేశాల్లో పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి ఆరు గంటల వరకు జరుగుతుంది. సుదూర ప్రాంతాల్లో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాల్లో పది, 12, 14 ఓటర్లు ఉండగా 13 పోలింగ్ కేంద్రాల్లో 25 కంటే తక్కువ మంది ఓటర్లు ఉన్నారని, 23 పోలింగ్ కేంద్రాల్లో 50 మంది కంటే తక్కువ ఓటర్లు ఉన్నారని ఆయన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 9900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. 12000 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ నిర్వహిస్తారు. 144 సెక్షన్ అమల్లోకి రావడంతో పోలింగ్ కేంద్రాల సమీపంలో నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడకూడదని ఎన్నికల ప్రచార సామగ్రి కానీ గుర్తులను కానీ ప్రదర్శించడానికి వీలు లేదని బల్క్ ఎస్ఎంఎస్ ని కూడా పూర్తిగా నిషేధించారని చెప్పారు. ఇంతవరకు రాష్ట్రంలో 320 కోట్ల రూపాయలు విలువచేసే నగదు కానుకలను స్వాధీనం చేసుకున్నారు.

-----------------------------BYTE---------------------------

1 లక్షా 90 వేలమంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పనిచేస్తారు. కేంద్ర సాయుధ పోలీస్ కి చెందిన 160 కంపెనీలు సాయుధ దళాలకు చెందిన 70 వేల మంది సిబ్బంది భద్రతా విధుల్లో ఉంటారు. అనేక నియోజకవర్గాల్లో ఎక్కువ మంది అభ్యర్థుల పోటీలో ఉన్న కారణంగా బ్యాలెట్ యూనిట్లపై ఉన్న అభ్యర్థుల పేర్ల వరసను జాగ్రత్తగా చూడాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 1950 నెంబర్ పై ఎస్ఎంఎస్ సేవ ద్వారా పోలింగ్ కేంద్రాల గురించిన వివరాలు పొందవచ్చు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఫ్యాన్లు వైద్య సహాయం మొదలైనవి అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. ఇంతవరకు 20,000 మందికి పైగా ఓటర్లు హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఈరోజు ప్రచారం చివరి రోజున అన్ని 17 లోక్ సభ నియోజకవర్గాల్లో అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం చేశారు. అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా ప్రముఖ పార్టీల ప్రధాన నాయకులు మీడియా కాన్ఫరెన్స్ల ద్వారా ప్రజలను దర్శించి మాట్లాడారు. బిజెపి తరఫున పార్టీ జాతీయ నాయకుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు వికారాబాద్ వనపర్తి లో బహిరంగ సభలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు

ప్రియాంక గాంధీ తాండూరులో బహిరంగ సభలో మాట్లాడగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పటాన్ చెరువు లో మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి తరఫున కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కే చంద్రశేఖర రావు తెలంగాణ భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు హుజురాబాద్ లో రోడ్డు షో నిర్వహించి పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని చెన్నూరులో బహిరంగ సభలో మాట్లాడారు.

**MSL**

-------------------------------------

**RAIL CASE:** మహారాష్ట్రలోని అమరావతికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకురాలు నవనీత్ కౌర్ రానా పై సైదాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు భయపెట్టేందుకు ప్రయత్నించారని కేసు నమోదు చేశారు. ఇటీవల హైదరాబాదులో ఎన్నికల సభలో మాట్లాడుతూ నవనీత్ కౌర్ మజ్లిస్ శాసనసభ పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ ఆయన అన్న, ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. తమకు 15 సెకండ్ల టైం ఇస్తే అన్నదమ్ములు ఇద్దరికీ ఎక్కడి నుంచి వచ్చారో ఎక్కడికి పోతున్నారో అర్థం కాకుండా చేస్తామని వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు వచ్చాయి.

**DESK**

--------------------------------

**VOTERS AP:** పొరుగు రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వేలాది మంది హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళుతున్నారు ఎన్నికల్లో ఓటు వేసేందుకు కుటుంబాలు ఉత్తమ స్వస్థలాలకు బయలుదేరడంతో బస్సులు రైళ్లు రద్దీగా మారాయి. హైదరాబాద్ విజయవాడ హైవే పైన కార్లు బస్సులు రవాణా వాహనాలు టోల్ గేట్ల వద్ద

నిలిచిపోతున్నాయి. అనేక కుటుంబాలు తమ సొంత వాహనాల్లో స్వస్థలాలకు బయలుదేరి వెళ్లారు. ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన 12 లక్షలకు పైగా ఓటర్లు హైదరాబాదులో నివసిస్తారని అంచనా. హైదరాబాద్ సికింద్రాబాద్ ఇతర ప్రాంతాల్లో రైలు బస్సు స్టేషన్లు కిక్కిరిసి ఉన్నాయి. టి.ఎస్.ఆర్ టీ సీ అదనంగా 2000 బస్సులు నడుపుతోంది. దక్షిణ మధ్య రైల్వే కూడా సికింద్రాబాద్ కాచిగూడ స్టేషన్ నుంచి ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. ఇప్పటికే ఉన్న రైళ్లకు అదనంగా బోగీలు చేర్చారు.

**DESK**

-----------------------------

**RACHAKONDA:** లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేందుకు రాచకొండ పోలీసులు దాదాపు పదివేల మంది సిబ్బందిని మోహరిస్తున్నారు. ఐదు లోక్సభ నియోజకవర్గాలు పూర్తిగానూ పాక్షికంగానూ తమ పరిధిలోకి వస్తాయని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి తెలియజేశారు. 8 అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ల ను ఏర్పాటు చేశామని 29 ఫ్లయింగ్ స్క్వాడ్ 25 స్టాటిక్ నిఘా బృందాలు తమ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తాయని ఆయన చెప్పారు. ఓటర్ల ప్రలోభాన్ని నిరోధించేందుకు నగదు మద్యం డ్రగ్స్ కానుకల రవాణాను నిలుపు చేసేందుకు ఈ బృందాలు పనిచేస్తాయి అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఐటీ బృందాలు టీఎస్ కాప్ లో జియో టాకింగ్ చేశారని ఎన్నికల ప్రక్రియను 72 మంది పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తారని ఆయన చెప్పారు. రాచకొండ కమిషనర్ రేట్ పరిధిలో 3396 పోలింగ్ కేంద్రాలు ఉండగా 533 కేంద్రాలను సమస్య ఆత్మకమైనవిగా గుర్తించారు.

**DESK**

-----------------------------

**MALKAJGIRI:** మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గం పోలింగ్ సిబ్బంది randomisation ప్రక్రియ మూడో విడత ఆన్లైన్ ద్వారా ముగించారు. మేడ్చల్ మల్కాజిగిరి కుత్బుల్లాపూర్ కూకట్పల్లి ఉప్పల్ నియోజకవర్గాల్లో 2425 పోలింగ్ కేంద్రాలను మూడో విడత randomisation ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలియజేశారు. ఐదు నియోజకవర్గాల్లో 2860  బృందాలను ఏర్పాటు చేశారు.

**DESK**

----------------------

**KAMAREDDY:** కామారెడ్డి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**PTC**

------------------------

**NIRMAL:**_నిర్మల్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. దిలవార్ పూర్ మండల కేంద్రంలోని వరి కోనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం తడిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

**PTC**

----------------------

**IT:** ఆదాయపు పన్ను విభాగం నుంచి పన్ను చెల్లింపు దారులకు అప్పుడప్పుడు వచ్చే నోటీసులకు సంబంధించి ఇ - ఫైలింగ్ పోర్టల్ లో ఐటీ శాఖ కొత్త సదుపాయం తీసుకొచ్చింది. ఆ శాఖ పంపే నోటీసులు ఇంటిమేషన్లు, లెటర్లు అన్నింటిని ఒకే చోట చూసుకునేలా ఇ-ప్రోసిడింగ్స్ అనే ట్యాబ్ ను తీసుకొచ్చింది. ఇ- ఫైలింగ్ పోర్టల్ లో రిజిస్ట్రర్ అయిన యూజర్లు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు.

**PTC**

----------------------------

**METRO:** 2023 24 ఆర్థిక సంవత్సరంలో మార్చ్ 31 వ తేదీ నాటికి హైదరాబాద్ మెట్రో రైల్ నష్టాలు నమోదు చేసింది. మహాలక్ష్మి పథకం అమలు వల్ల ప్రధానంగా ఈ నష్టాలు జరిగినట్లు మెట్రో రైల్ పేర్కొంది. మహిళలకు ఉచిత బస్సు సర్వీసు అందించే ఈ పథకం వల్ల మెట్రో ప్రయాణాలు తగ్గినట్లు సంస్థ పేర్కొంది.

**DESK**

----------------------------

**WEATHER:** తెలంగాణలో వేసవి వేడి తీవ్రత పూర్తిగా పోయినట్లు కాదని మే 20వ తేదీ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియచేసింది. రానున్న ఐదు రోజుల్లో హైదరాబాద్ లో సగటున గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉంటాయని అంచనా వేస్తున్నారు జిల్లాలో వర్షాలు కురుస్తాయని తెలుస్తోంది.

**DESK**

---------------------------------